
# క్రౌంచపక్షి

కథ

- హుమాయున్ సంఘీర్

అనుకోకుండా నరోత్తమ మావయ్య మా ఇంటి గుమ్మం త్రొక్కడం చూసిన నాన్నకయితే కోపం ఇటుకలట్టీలా రగిలిపోతోంది. లోపల్నించి గ్రక్కుతున్న కోపాగ్నిని నాన్న తన అదుపాజ్ఞలో పెట్టుకోవడం నాకర్థమైది!

అమ్మకి ఓ వైపు తన అనయ్య మీద కోపమున్నా మరో వైపు 'తోడబుట్టిన తోడు, రక్తసంబంధం' అనే సెంటిమెంటుతో, అన్నయ్య తనని నిర్ధాక్షిణ్యంగా మోసం చేసాడనే' అక్కసు లేకుండా తన సాను కూల ప్రవర్తన నాన్నని ఇంకాస్త కోపరుద్రువడానికి ఊతమిచ్చినట్లైంది!...ఇవాళ తాడో-పేడో తేల్చుకోవాల్సిందే." నాన్న అంతర్మధనం నాకు పూర్తిగా అర్థమైంది. నాక్కుడా నరోత్తమ్ మావయ్య వక్రబుద్ధి మొదట్నించీ నచ్చదు. అన్నీ విలనీ గుణాలు! పూర్తి స్వార్థపరులకి కేరాఫ్ అడ్రస్ ఆయనే! టైం అనుకూలతని బట్టి రంగులు మారే ఊసరవెల్లి టైప్ ు ఆయన కల్మషమనస్తత్వం. ఎదుటివారిలో డబ్బు హోదా, ప్రిస్టేజ్‌లకే విలునిస్తాడుగానీ...మంచీ-మానవత్వాలని కనీసం కూడా ఖాతరు చేయని మహా పాపిష్టి మనిషి!! నరోత్తమ మావయ్య వెనకాలే సురోత్తయ మావయ్య కూడా వస్తున్నాడు. ఇద్దరన్న దమ్ములు కలిసి వస్తున్నారని నాకేదో అనుమానంగానే ఉంది. ఏ మతలబూ లేనిది నరోత్తమ్ మావయ్య చిన్నపని కూడా చేయడని రూఢీ అయిందినాకు. నరోత్తమ్ మావయ్య ముఖం కళ తప్పినట్టు, పేలవంగా, అదో అపరాధభావంతో, పశ్చాత్తాపంతో కమిలినట్టుగా ఉంది? సడెన్‌గా నరోత్తమ్ మావయ్య ప్రహరీ గేటు దగ్గరే నిలబిపోయాడు! సూరోత్తమ మావయ్య నేరుగా వచ్చి నాన్నకెదురుగా సోఫాలో కూర్చున్నాడు. పెద్దల గొడవల్లో పిల్లలు కల్పించుకోవడం అంతమంచిది కాదు. వాళ్లూ వాళ్లూ ఏవో అనుకుంటారు మళ్లీ కలుసుకుంటారు. ఎంతకాదనుకున్నా



కసురుకున్నా...రక్తసంబంధాన్నైతే తుడిచి పెట్టలేరు కదా ·అనుకొని నా బాధ్యతగా ఇద్దరు మావయ్యలకి నమస్కారంబెట్టాను. ప్రతి నమస్కారంతో తనలో ఇసుమంత సంస్కారం కూడా ఉందని



నిరూపించుకున్నాడు నరోత్తమ మావయ్య?నాన్నకి ఆవేశం వస్తే వెనకా ముందు చూస్కునే అలవాటస్సల్లేదు. తప్పుని అస్సలు సహించడు. నా లేదు పరాయి లేదు. అనేది నాన్న నిఖార్సైన అభితమం! చాలా ముక్కుసూటిమనిషి. ఇల్లీగల్ కాంటక్ట్స్ అస్సలిష్టముండదు.

ఏమిటయ్యా...మళ్లీ మా ఇంటికొచ్చాడు మీ తమ్ముడు? మళ్లీ మకేమైనా మిగిలివున్న పరువు-ప్రతిష్టల్ని కాస్తా ఊడ్చిపారేద్దామని వచ్చాడా? అలాగైతే అట్నుంచి అటే వెళ్లిపోతే సంతోషం గాద్గధికంగా వస్తున్నాయి నాన్న నోటి నుండి మాటలు. అమ్మ కల్పించుకొని అప్పుడు తప్పుడు చేసి ఇప్పుడు చాలా పశ్చాత్తాప పడుతున్నాడు. మిమ్మల్ని క్షమాపణ కోరుకోవడానికి వచ్చాడు. నిదానంగా అన్నాడు సురోత్తమ మావయ్య.

"క్షమాపణ చెప్పినంత మాత్రాన పోయిన ఇజ్జత్ మళ్లీ వస్తుందా? కాదనుకుంటే కడతక్కువ. మాకిప్పుడు ఎవ్వరి క్షమాపణలు. కపట ప్రేమనాటకాలు అక్కర్లేదు. నాన్న కంఠం మరీ కర్ణకఠోరంగా మారింది. "మేనరికమని నా అన్న కూతుర్ని నా ఇంటి కోడలిగా చేస్కోవాలని నా పెద్ద కొడుక్కి ఆయన కూతుర్ని నా ఇంటి కోడలిగా చేస్కోవాలని నా పెద్దకొడుక్కి ఆయన కూతురో నిశ్చితార్థం అయి. పెళ్లికూడా దెగ్గర పడ్తున్న సమయంలో పెళ్లి క్యాన్సిల్ చేసి మాకంటే గొప్పసంబంధాన్ని చూస్కొని మాటమాత్రం కూడా చెప్పకుండా తనకూతురికి వేరేపెళ్లి చేస్కున్నాడు. పిల్లల భవిష్యత్తును గూర్చి తల్లిదండ్రులకన్నా గొప్పగా ఆలోచించేవాకెవరుంటారు? ఆయన ఆయనిష్టం. బలవంతం చేయడం కూడా అంతమంచిది కాదనుకొని మేము సర్దుమణిగాం. మంచేదో చెడేదో నరోత్తమ్ అన్నయ్యకి తెల్సినంతగా వేరెవ్వరికీ తెలీదనుకుంటా నీకంతగా నా కొడుక్కి పిల్లనివ్వాలనే ఉద్దేశం లేకపోయుంటే ఆ విషయం ముందే చెప్పుంటే నిశ్చితార్థం దాకా వెళ్లి పరువుతీస్కునేవాళ్లమే కాదు. "ఇంతిస్తాం-అంతిస్తాం" అంటూ కట్నకానుకలు చెప్తూ మీరే నిర్ధారించుకొని. పెళ్లి డేట్లు అన్నీ...ఫిక్స్ చేసి బంగారు బయానాకు అసలుకు యెసరు పెట్టారు. కారణం అడిగితే మాకు ఐటీల్లేవు. శివార్లో పొలం లేదు. పిల్లాడికి సరైన ఉద్యోగంలేని ఇంటికి ఇవ్వాలని బొంకారు. మాకలాంటి లొంటు పెట్టున్నాయని ముందే తెల్సికూడా అనవసరంగా మమ్మల్ని కెలికారు. అస్థానంలో ఒక ఆడపిల్ల వుండి వుంటే ఎలా వుండేదో ఆలోచించారా? నా కొడుకు మనసుకి తీవ్ర మనస్తాపం కలిగించారు. డబ్బులో డబ్బుగల వాళ్ల పంచకి నీ కూతురు చేరిందొచ్చుగానీ నా కొడుకులాంటి మహోన్నత వ్యక్తి మాత్రం మీకు అస్సలు దొరకడు. రెండు పసిమనసులు విడదీసిన పాపం ఊరికినే పోదు. విధిరాతనెవ్వరూ తప్పించలేరనే వాస్తవం తెల్సి మీ భ్రమనుండి బయటపడి మామానాన మేము గతం లోకి మూడేళ్లు పుస్కిస్తూ తోసిపుచ్చి బ్రతుకుతున్నాం.

ఇప్పుడు మాకంటూ సొంతిల్లు, భూమి, నాకొడుక్కి హైదరాబాదులో మంచి పేరున్న కంపెనీలో సాఫ్ట్ వేర్ ఇంజనీరుగా ఉద్యోగమూ వచ్చాయి. వెక్కిరించిన వాళ్లకి అవకాశమే లేకుండా ఆ దేవుని దయవల్ల ఎదిగాం. మా పిల్లాడికి పిల్లలు కరువుపోలేదు. వాడికే అమ్మాయితో రాసిపెట్టుంటే ఆ అమ్మాయి కోరి మరీ ఒళ్లో వాలుతుంది. ఇప్పుడు మాకు ఎవ్వరి దయాదాక్షిణ్యాలు, కరుణ, జాలులు అవసరం లేదు. ఈ చెల్లిలి మీద ఆ మాత్రం మమకారంతో నైనా, రెండేళ్లు తర్వాతనైనా గుర్తుపెట్టుకొని మరీ వచ్చినందుకు చాలాచాలా కృతజ్ఞతలు. అమ్మ చెప్పిపోడుప్ప మాటలకి సురోత్తమ్ మావయ్య సర్దిచెప్ప జూస్తున్నాడు. మనమూ మనమూ సవాలక్ష

ఇప్పుడు మాకంటూ సొంతిల్లు, భూమి, నాకొడుక్కి హైదరాబాదులో మంచి పేరున్న కంపెనీలో సాఫ్ట్ వేర్ ఇంజనీరుగా ఉద్యోగమూ వచ్చాయి. వెక్కిరించిన వాళ్లకి అవకాశమే లేకుండా ఆ దేవుని దయవల్ల ఎదిగాం. మా పిల్లాడికి పిల్లలు కరువుపోలేదు. వాడికే అమ్మాయితో రాసిపెట్టుంటే ఆ అమ్మాయి కోరి మరీ ఒళ్లో వాలుతుంది. ఇప్పుడు మాకు ఎవ్వరి దయాదాక్షిణ్యాలు, కరుణ, జాలులు అవసరం లేదు.

అనుకుంటాం. అంతమాత్రాన శాశ్వతంగా విడిపోలేం కదా. కాస్త పట్టూ-విడుపూ వుండాలి. క్షమాగుణం మనిషి వ్యక్తిత్వాన్ని పెంపొస్తుంది తెల్సా అంటూ సురోత్తమ్ మావయ్య మాటలు ఆసందర్భాన అతికినట్టు అనిపించట్లేదు! నరోత్తమ్ మావయ్యలో మంచి మార్పు అనేది మిథ్య! ప్రహరీ గేటు కాడినుంచి గబ -గబా వస్తూనే అమ్మా-నాన్నల కాళ్ల మీద పడి నన్ను క్షమించండి అన్నాడు విషణ్ణ వదనంతో. ఆచర్యకి నాకైతే షోషలొచ్చినంత పనైంది!! ఎందుకంటే జిరాఫీ మెడలా దర్పంనిటారు చేసి. ఎవరి ముందూ తలవం చని గర్విష్టి ఇలా కాళ్లబేరం ఆడ్డం వెనక పశ్చాత్తాపం, అపరాధభావం కనిపించడమేలేదు! ఏదో రహస్యం వుందనే ఢీమాకొచ్చేసాను. ఆచర్యకి అమ్మైతే పూర్ సెంటిమెంటల్ ఫెలో' అని నిరూపించుకుంది! క్షణాల్లో కన్నీళ్ల పర్యంతమైంది. నాన్న బడబాగ్ని మీద కూడ నీరు ఝల్లినట్లైంది! ఎంతటి కఠినాత్ములైనా సెంటిమెంటుకి కరిగిపోవాల్సిందే ననే తర్కం బోధపడిందాక్షణం.

పెదమావయ్య పక్కన తలొంచుక్కూర్చు న్నాడు నరోత్తమమావయ్య. తలవంచలే దప్పుడూ. వంచ బోము ఇంకెప్పుడూ. .అన్నపాట లీలగా రేడియోలో టెలికాస్ట్ అవుతోంది ఆశ్చర్యంగా! పెద్దమ్మాయిని ప్రేమ కిచ్చి పెళ్లి చేస్తానని మోసం చేసిన నరోత్తమ్ క్షమార్హుడు కాడనే విషయం తెల్సినా ఆడపిల్లలు గలవాడనే జాలి నన్ను మీదాకా రప్పించింది. అప్పట్లో దెయ్యం పట్టినవాడిలా దూరం సంబంధం వద్దురా- వద్దురా...అని ఎంత పోరుపెట్టినా వినకుండా ముంబాయికిచ్చాడు. ఇప్పుడు అనుభవిస్తు న్నాడు. అంతదూరం వెళ్లలేక వాళ్లు రాలేక చేసుకున్నంత అనుభవిస్తున్నాడు. వాడి తప్పువాడు తెల్సుకున్నాడు. నిన్ను కాదనివాడేం ఉద్ధరించింది లేదు. గొప్పింటికిచ్చుండొచ్చు గానీ...కూతుర్ని చూడాలనుకున్న ప్పుడల్లా చూసే అవకాశం లేది ఎంతుండి దేనికీ? మనం అవే పగలు- ప్రతీకారాలను పెంచుకుంటే జీవితంలో చాలాకోల్పోవా ల్సొస్తుంది. అందుకనీ...అంతా మరిచి కొత్తగా బందంకలుపుకుందా సురోత్తమ్ మావయ్య చివర్లో 'కొత్తగా బంధం' అనే మాట నాలో అలజడిలేపింది. కారణం లేకుండా నరోత్తమ్ మావయ్య ఏ పనీ చేయడని? మళ్లీ నిరూపించాడని పించింది. చూద్దాం ఏరాయబారం తెచ్చారో!? అనుకొని నిల్చొని నిశ్శబ్దంగా చూస్తున్నాను. ప్రేమ...నీచేత్తో కాసిన్ని చల్లని నీళ్లు త్రాగించు పురమాయించాడు సురోత్తమ్ మావయ్య. నేనెళ్లి ఫ్రిజ్‌లోంచి ఐస్ వాటర్ బాటిల్ రెండు గ్లాసులు తెచ్చి వారికిచ్చాను. అమ్మ టీ తేవడానికి వంటింట్లోకి వెళ్లింది. టీలు ముగించాక అక్కడ ఐదు నిమిషాలు మౌనం ఆవహించింది. ఆమౌనాన్ని పాలద్రోలుతూ సురోత్తమ్ మావయ్య "శాంతా... నువ్విలా బావగారి పక్కన కూర్చో అన్నాడు. అమ్మనాన్న ప్రక్కన ఆసీనురాలైంది. మీతో చాలా ముఖ్యమైనవిషయం మాట్లాడాలి. అంటున్న పెదమావయ్య వంక మా ముగ్గురి వదనాలు ప్రశ్నార్థకంగా జూస్తున్నాయి??? అడగండి అన్నయ్య అమ్మ నెమ్మదిగానే చెప్పింది.

"నరోత్తమ్ చిన్నకూతురు సాక్షిని ప్రేమ్‌కిద్దామనే వచ్చాం అన్నమాట మా ముగ్గురి గుండెల్లో బాంబు విస్ఫోటనం రేపింది. మళ్లీ ఏదో అపశృతి విన్నమా!! మా చెవులు కర్ణకఠోరంగా మారాయి! కలా నిజమా!? అనే సంధిగ్ధంలో పడ్డాం. "పెద్దమ్మాయి విషయానిక్కూడా నేనిలాగే మాట్లాడానిచ్చాను. దురదృష్టం కొద్దీ ఆసంబంధం క్యాన్సిల్ అయింది. ఈసారి నరోత్తమ్ తన వంకరబుద్ధి చూపించాలని చూస్తే నేనస్సలు ఊరుకోను సాక్షిని ప్రేమకిచ్చి పెళ్లి చేసే పూచీ అంతానాదే. ఆడపిల్లలుగలవాడు. వాడి బాధనర్థం చేస్కొని ఏలుకోండి" అర్థింపుగా వస్తున్న పెదమావయ్య

మాటలు విన్న అమ్మా-నాన్నలు గుంభనంగా మారిపోయారు.

నాకైతే సిన్మాకథలా అన్పిస్తోంది! ''కాంతా...నన్ను క్షమించి ఈ సంబంధం ఖాయం చేస్కో. తప్పు అప్పుడు చేసాను. ఇప్పుడు అలాచెయ్యను. మనుషులు, బంధాల విలువ తెల్సుకున్నాను. కాదని మాత్రం అనకండి. నా మొహం కాకపోయినా నా కూతురి మొహం చూసైనా ఒప్పుకోండి. అప్పు-సప్పు చేసి ఈ పెళ్లి చేస్తే నా బాధ్యత తీరినట్టౌతుంది. అమ్మా-నాన్నల చేతుల్ని పట్టుకొని కన్నీళ్లతో అభిషేకం చేసాడు నరోత్తమ్ మావయ్య. సంబంధాలు కలుపుకోవడం జాలీ కరుణతోనేనా? ప్రేమానురాగాలు అక్కర్లేదా?!అందితే జుట్టు లేదంటే కాళ్లు. ఇది మావయ్యధోరణి. అమ్మా-నాన్నలిద్దరూ ఆచర్యకి యాభైశాతం అంగీకారయేగ్యులైనట్టనిపించింది! 'బాబూ... ఎంతకాదన్నా అల్లుడైనా కొడుకైనా నువ్వే. నన్ను క్షమించి సాక్షిని ఏలుకో. ఈసారి తప్పు చేస్తే పెద్దవాడిననే కనికరం లేకుండా చెప్పిచ్చికొట్టు. నరోత్తమ్ మావయ్య మాటలకి ఏం సమాధానం చెప్పాలో !? తోచని స్థితిలో పడ్డాను. అమ్మ 'సరేనంది' నాన్న కూడా మౌనంగా అంగీకారం తెలిపాడు. పెద్దలు పెద్దలు కలిసి పిల్లల మనస్తత్వాలు, వారి అభిరుచులతో అంతర్యం లేకుండా వారికి వారు నిర్ణయాలు తీస్కోవడం, నాకు చాలా ఎబ్బెట్టుగానే అనిపించింది! అయినా పెద్దవారి మాటకి విలువనివ్వాలనే సంస్కారం నన్ను నోరు మెదపనీయులేదు. తప్పు చేసిన వారిని క్షమించడం వెనుక కొండంత మానవత్వం దాగి వుందనే నిజం స్పష్టమైంది కూడా.

వ్యక్తిగతంగా నేనూ- నా మనసు గతంలో అది చితికి పోయి నన్ను వేధించిన తీరు నన్ను అతలా కుతలం చేయసాగింది. రెండేళ్ల క్రితం నరోత్తమ్ మావయ్య పెద్ద కూతురు సాధికతో నిశ్చితార్థం అయ్యాక ఆమె మీద నాకు ఎనలేని ప్రేమకలిగింది. ఆ ముద్దమనోమరరూపం, అరమోడ్పుకన్నులు, విశాలమైన శ్వేతమనసు కలిగిన సుగుణాలరాశి సాధిక మీద నాకు అంతులేని ప్రేమని కురిపించాయి. 'అరేంజ్డ్ విత్‌లవ్' తరహాలో మామధ్య చిన్నచిన్న ప్రేమ కవితలు, ఫ్లయింగ్ కిస్‌లు, చిన్నగిప్టులు, గంటలతరబడి ఫోనుల్లో కబుర్లు, స్వీట్ ఎస్ఎంఎస్‌లు...అదో వింత, అందానికే అందమైన ప్రేమ ప్రపంచంలో తనూ-నేను ప్రేమపక్షులై చెప్పుకున్న భాసలు, అల్లుకున్న ఊసులు ఒక్కటా...ఎన్నెన్ని...!? అవధులు చెరగని మా ప్రేమని అర్థం చేస్కోకుండా మావయ్యే ప్రతినాయకుడై మమ్మల్ని నిర్దాక్షిణ్ణంగా విడదీసి సాధికి బలవంతాన వేరేపెళ్లి చేసాడు. మావయ్య మా ఇద్దర్నీ విడదీసిన గాయం రెండేళ్లు కాదు జీవితకాలానికి సరిపోయింది. సాదికని మరువలేక, ఎంతో కృంగి, కృంగి...చీకట్లో మగ్గిపోయాను. ఆ దురావస్థలో ఉద్యోగం దొరికి, అబిజీలో పడి సాధికని మెల్లి-మెల్లిగా మర్చిపోవడం ప్రారంభించాను. ఈ గ్యాప్‌లో సాధిక చెల్లెలు సాక్షితో మళ్లీ నాకు పెళ్లంటే అంతా విచిత్రంగా ఉంది!?

అక్కని ప్రేమించి చెల్లెల్ని! ఎలా పెళ్లి చేస్కోవాలనే? ప్రశ్న పరిపరి విధాలా నన్ను కలవరపెట్టినా 'సర్దుకొని, రాజీపడక తప్పదనుకున్నాను. జీవితంలో ఎంతెంతటి దుర్పరిణామాలు ఎదురౌతాయో అనుభవంలో కొచ్చాక గానీ...తెలియట్లేదు! అడుగడుగునా మన మనస్సాక్షిని చంపుకొని దగాపడటం మామూలే అన్పిస్తోంది. స్త్రీ అయినా, పురుషుడైనా ఎప్పుడైనా ఎక్కడైనా అడ్జస్ట్ అవక తప్పదు. విధి విధించే శాసనాలకి తలొంచక తప్పదు. పెళ్లి నెలరోజుల్లోనే వుంది. ఇల్లంతా సందడి. ఇంట్లో మొదటి శుభకార్యం కదా అమ్మా-నాన్నల మహదానందం చూసి నాకూ ఆనందం వేసింది. గతాన్ని తలుచుకొని బాధపడేకన్నా వర్తమానంలోని శుభ ఘడియలకి ఆనందపడ్తూ సాగిపోవడమే మంచిదనిపిస్తోందిప్పుడు! సెల్లు అదేపనిగా రింగ్ అవుతుంటే చూసాను. ''నను సాక్షిని ఊరు చివర జామతోటలో కొచ్చి కలవమని. అర్జెంటని కూడా చెప్పింది. నేను అందర్నీ తప్పించుకొని జామతోటకెళ్లాను. అదివాళ్లతోటే. జామచెట్లన్నీ, పచ్చని ఆకులు, తెల్లని పూవులతో రమ్యంగా వుందా వాతావరణం. నేలంతా కప్పబడిన ఎండుటాకుల్లో ఒకచెట్టుకి ఆనుకొని పట్టుపరికిణీలో, పసిడి అందాల సుమనోమరి సాక్షి నిల్చుని నావంక తీక్షణంగా చూస్తోంది. ఆమె చూపుల్లోని నిజాయితీ సుస్పష్టత నన్ను ఆకట్టుకుంది. బావా...నీతో ఒక ముఖ్యమైన విషయం మాట్లాడాలి. అంది క్యాజువల్‌గా చెప్పు సాక్షి అన్నాను నాలో బెరుకు వదిలేస్తూ. అక్కని నువ్వెంతగా ప్రేమించావో నాకు బాగా తెల్సు. నాన్న కౄరత్వం ముందు మీ ప్రేమకాదు అక్కజీవితం కూడా బలైంది. ఇప్పుడు మన పెళ్లి కూడా రాలేదట. అదేంటని అడిగితే త్వరలో యు.ఎస్. షిఫ్ట్ అయ్యేయోచనలో ఉన్నార్ట. పెళ్లి సీడీ తీసి పంపమని బావ చెప్పాడు. అక్కకి రావాలని ఎంత ఉన్నా తను అంత దూరం నుండి ఒంటరిగా రాలేని స్థితి. ఇప్పుడు మళ్లీ నేను మీతో పెళ్లికి సిద్ధమయ్యేముందు ఒక నిప్పులాంటి నిజం చెప్పాలనే నిన్ను ఇక్కడికి రప్పించాను. నీతో నిజందాచి నీ ఉన్నతమైన వ్యక్తిత్వం మీద దెబ్బతీయడం నాకల్సలిష్టం లేదు. నాన్న- నీతో దాచిన ఒక చేదునిజాన్ని నీతో ఓపన్‌గా చెప్పాలిబావా. కాస్త కటువుగా అన్నించాయి ఆమె మాటలు నిజందాచి నేను మోసం చేసాననే బాధతో నేను ఆనందంగా వుండలేను. భళ్లుమంది ఆమె మనసు నిర్వేదం...మేసమౌ!! ప్రశ్నోవదనంగా మారింది నామోము. నేనింతవరు పుష్పవతినవ్వలేదు. ఖరాఖండిగా అన్న ఆ మాటలు నాగుండెను రెండుగా చీల్చాయి. నాలాంటిది సంపూర్ణ స్త్రీగా నీకు వారసుల్ని కనివ్వలేదు. నిన్ను మానాన్న మోసం చేసినందుకు ఆ పాపం మానాన్నని కాకుండా ఆయన బిడ్డనైనందుకు నన్ను అంటుకుంటుంది. కన్నీటి ధారలు ఆమె ఎదను నాన్సేశాయి. నేను స్థాణువైపోయాను. ఏం చెప్పాలా!? ఏం చెయ్యాలో!? ఎలాంటి నిర్ణయం తీస్కోవాలో!?? అర్థం కాక గిర్రున తిరుగుతోంది. కాసేపటిదాకా అలాగే వుండిపోయాను. సాక్షి తన ఏడుపు ఆపనేలేదు.

అక్కని ప్రేమించి చెల్లెల్ని! ఎలా పెళ్లి చేస్కోవాలనే? ప్రశ్న పరిపరి విధాలా నన్ను కలవరపెట్టినా 'సర్దుకొని, రాజీపడక తప్పదనుకున్నాను. జీవితంలో ఎంతెంతటి దుర్పరిణామాలు ఎదురౌతాయో అనుభవంలో కొచ్చాక గానీ...తెలియట్లేదు! అడుగడుగునా మన మనస్సాక్షిని చంపుకొని దగాపడటం మామూలే అన్పిస్తోంది. స్త్రీ అయినా, పురుషుడైనా ఎప్పుడైనా ఎక్కడైనా అడ్జస్ట్ అవక తప్పదు.

మనిషికి లోపాలు సహజం. ఆ లోపాలు ఒప్పుకునేవారు చాలా తక్కువగావుంటారు. సాక్షి అందుకు మినహాయింపు తనలోపాన్ని ఓపన్ హార్ట్‌గా చెప్పింది. మానసిక లోపాలుండడంకన్నా శారీరక లోపాలు ఉండడమే మంచిది. కాబోయే భార్యభర్తల మధ్య దాపరికాల్లేకుండా ఉండటం కూడా అబంధం దృఢత్వానికి సపోర్ట్ అవుతుంది. సాక్షి నిజం చెప్పి తన వ్యక్తిత్వంలో ఉన్నతురాలని నిరూపించింది. కానీ...నరోత్తమ్మావయ్య జీవితంలో కూడా మారడనిపిస్తోంది. బయటివారికిస్తే వదిలేస్తారు. చెల్లెల్లికొడుక్కిస్తే ఎలాగోలా సర్దుకుంటాడనే ధీమాతో నరోత్తమ్ మావయ్య పథకం ప్రకారం వచ్చాడని తెల్సాక ఆయన భింకం మీద నాకు పరమరోత కలుగుతోంది. ఆయనతో నాకు అవసరంలేదనుకొని సాక్షిని ఏలుకోవడానికి నా మనసు అంగీకారం తెలిపింది. సాధారణంగా ఆమెని నా జీవితంలోకి ఆహ్వానించాను. హైదరాబాదులో నాకు తెల్సిన ఎక్స్‌పర్ట్ గైనకాలజిస్టుని కలిసి సాక్షి సమస్య చెప్పాము. కోట్లల్లో ఏ ఒక్కరికో ఇలాంటి లోపాలుంటాయి. కౌన్సిలింగ్ చేసి మంచి ట్రీట్ ఇచ్చి ప్రాబ్లెం సాల్వ్ చేస్తానని డాక్టర్ భరోసానివ్వడంతో సాక్షిలో ఒక నమ్మకాన్ని నిలుపుకున్నంత భరోసాతో పొంగిపోయింది. క్రౌంచపక్షుల జంటలా అనిపించింది. అర్థంచేస్కొని, సర్దుకుసాగిపోయే 'సాక్షి సాన్నిధ్యాన.